భగత్‌సింగ్ త్యాగం యువతకు ఆదర్శం

మార్చి 23 వరకు భగత్‌సింగ్ యువజన ఉత్సవాలు : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ త్యాగం దేశంలోని యువతకు ఆదర్శమని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు అన్నారు. ఈనెల 23న ప్రారంభమైన భగత్‌సింగ్ యువజన ఉత్సవాలు వచ్చేనెల 23 వరకు జరుగుతాయనీ, వాటిని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ-డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ యువజన ఉత్సవాల జయ ప్రదం కోసం సోమవారం హైదరా బాద్‌లో ఆహ్వానసంఘం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయమని అన్నారు. విద్యార్థులు, యువకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. విద్యా ర్థులు, యువత గంజాయి, డ్రగ్స్ నిర్మూ లన కోసం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ యువజన ఉత్సవాల సందర్భంగా నెలరోజులపాటు సదస్సులు, క్రీడలు, బహుముఖ కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని వివరించారు.

ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ యువజన ఉత్సవాల ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకున్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా డీవైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి జెకె శ్రీనివాస్, చైర్మెన్‌గా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎండీ జావేద్, కోశాధికారిగా అశోక్‌రెడ్డిలతో పాటు మహేందర్, శ్రీనివాసరావు, ఎం వెంకటేష్, టి మహేందర్, వీరయ్య, లెనిన్, హస్మిబాబు, రమ్య, హస్మిత, శ్రీమాన్, స్టాలిన్, నాగేందర్, దేవేందర్, రాజయ్య, ప్రశాంత్, సహన తదితరులని ఆహ్వాన కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

నేటినుంచి ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ

తుది గడువు ఏప్రిల్ 4

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఆన్‌లైన్‌లో మంగళవారం సాయంత్రం 4.45 గంటల నుంచి ప్రారంభం కానుంది. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు తుది గడువు ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఉన్నది. ఏప్రిల్ 29 నుంచి మే ఐదో తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఎప్‌సెట్ రాతపరీక్షలను నిర్వహిస్తారు. ఏప్రిల్ 29,30 తేదీల్లో ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలు, మే రెండు నుంచి ఐదో తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరుగుతాయి. ఇతర వివరాల కోసం https://eapcet.tgche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. ఈనెల 20న ఎప్‌సెట్ నోటిఫికేషన్‌ను కన్వీనర్ బి డీన్‌కుమార్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులు దరఖాస్తు ఫీజు రూ.500, ఇతరులు రూ.900 చెల్లించాల్సి ఉంటుంది. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం రెండు పరీక్షలకూ హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులు రూ.వెయ్యి, ఇతరులు రూ.1,800 చెల్లించాలి. ఆలస్య రుసుం రూ.250తో ఏప్రిల్ తొమ్మిది వరకు, రూ.500తో అదేనెల 14 వరకు, రూ.2,500తో ఏప్రిల్ 18 వరకు, రూ.ఐదు వేలతో అదేనెల 24 వరకు దరఖాస్తులను సమర్పించేందుకు అవకాశమున్నది. రూ.2,500, రూ.ఐదు వేల ఆలస్య రుసుం చెల్లించే అభ్యర్థులకు హైదరాబాద్‌లోని జోన్-4లోని పరీక్షా కేంద్రాలను కేటాయిస్తారు. పరీక్షా కేంద్రాలుండే జోన్లు తెలంగాణలో 16, ఆంధ్రప్రదేశ్‌లో రెండు కలిపి మొత్తం 18 ఉన్నాయి. ఏపీలో విజయవాడ, కర్నూల్ జోన్లలో ఎప్‌సెట్ పరీక్షా కేంద్రాలుంటాయి.

ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టండి

క్వీన్స్‌లాండ్ ప్రతినిధులకు మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న 'ఏఐ సిటీ'లో పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా - క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ప్రతినిధులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. ఆ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి 'రాసిన్ బేట్స్' ఆధ్వర్యంలోని బృందం సోమవారం బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఆయనను కలిసింది. ఈ సందర్భంగా 'తెలంగాణ-క్వీన్స్‌లాండ్' మధ్య ప్రాధాన్య రంగాల్లో సంబంధాలను మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వారు చర్చలు జరిపారు.

జీవ విజ్ఞానం, ఔషధ తయారీ రంగంలో అగ్రగామిగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ప్రతినిధుల బృందం ఆసక్తి వ్యక్తం చేసిందని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే క్రీడా విశ్వ విద్యాలయానికి సహకరించాలని కోరగా అంగీకరించారని చెప్పారు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటును ప్రత్యేకంగా అభినందించారనీ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన కోర్సులపై వారు ఆసక్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

విద్య, ఆర్‌అండ్‌డీ, వ్యవసాయం తదితర అంశాల్లో కలిసి పని చేయాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సీఈవో జస్టిన్ మెక్‌గవాన్, ఆస్ట్రేలియన్ కాన్సులెట్ జనరల్ హిల్లరీ మెక్ గెచీ, పాలసీ రీసెర్చ్ అసోసియేట్ కృతికా సుబ్రహ్మణ్యన్, ట్రేడ్ కమిషనర్ అభినవ్ భాట్ల, మనీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

దమ్ముంటే బీఆర్ఎస్ స్కాంలన్నీ సీబీఐకి అప్పగించండి

బీకటి ఒప్పందాలు చేసుకుని మాపై బురద చల్లుతారా? : కేంద్ర మంత్రి బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దమ్ముంటే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన స్కామ్‌లన్నింటినీ సీబీఐకి అప్పగించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ సవాల్ విసిరారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ రాష్ట్ర ప్రభుత్వం చేయిస్తున్నదనీ, దోషులను కేంద్ర ప్రభుత్వం ఎలా అరెస్టు చేస్తుంది? అని ప్రశ్నించారు. సీబీఐకి కేసులను అప్పగిస్తే దోషులను బొక్కలో వేయించే బాధ్యత తమదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతున్నామనే భావన సీఎం రేవంత్‌రెడ్డిలో స్పష్టంగా కనిపిస్తున్నదని విమర్శించారు. సర్వేలన్నీ కాంగ్రెస్ కు 3వ స్థానమేనని తేల్చేశాయని పేర్కొన్నారు. రాష్ట్ర సర్కార్ కు ధోకా లేకుంటే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి ఎందుకొచ్చినట్టు అని ప్రశ్నించారు. 51 శాతమున్న బీసీలను 46 శాతానికి తగ్గించి బుకాయిస్తారా? అని నిలదీశారు. బీసీ జాబితాలో ముస్లింలందరినీ కలిపి బీసీలకు అన్యాయం చేస్తూ కూడా మేలు చేసినట్లు అబద్దాలాడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలన్నీ అబద్దాలు, అర్ధ సత్యాలు అని కొట్టిపడేశారు. చరిత్రలో ఇంతవరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఏ ముఖ్యమంత్రి కూడా పాల్గొన్న దాఖలాలు లేవని గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కాంలపై సీఎం మాట్లాడిన వ్యాఖ్యలు చూస్తే... ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నారా? లేక మేము ఉన్నామా? అనే అనుమానం వస్తోందని తెలిపారు.

నవతెలంగాణ క్లాసిఫైడ్స్

TOURS

మహా కుంభమేళా 18-02-2025 (ట్రైన్) 6 రోజులు, 15,500 మరియు ప్రయోగ్ రాజ్, అయోధ్య, కాశి, నేపాల్ 24-02-2025 స్లీపర్ బస్సు 14 రోజులు రూ॥ 39000/-

మా టూర్

6304230161 / 9493652100

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "నవతెలంగాణ" పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆధార్ చూపిస్తేనే వైద్యం అందజేయడంపై హైకోర్టు విచారణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో ఆధార్ చూపిస్తేనే వైద్యం అందజేస్తున్నారనే పిల్‌ను హైకోర్టు సోమవారం విచారించింది. లాయర్ బి శ్రీనివాస్‌రెడ్డి వేసిన పిల్‌ను యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. ఒక మహిళ ఉస్మానియా ఆస్పత్రికి వెళ్తే ఆధార్ కార్డు చూపలేదంటూ వైద్యం చేయలేదని లాయర్ వివరించారు. భర్త చనిపోవడంతో చిన్న కుమార్తెతో ఆస్పత్రికి వెళ్లిన ప్రమీలకు వైద్యం అందజేయలేదన్నారు. ఈ వాదనను రాష్ట్ర ప్రభుత్వం ఖండించింది. ఆధార్ లేకపోయినా ఉస్మానియా ఆస్పత్రిలో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వివరించింది. వివరాలు తెలుసుకుని చెప్పాలని కోరిన హైకోర్టు విచారణను వచ్చేనెల రెండో తేదీకి వాయిదా వేసింది.

హైకోర్టును ఆశ్రయించిన మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లిలో భూ వివాదంపై చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆయనతోపాటు కుటుంబసభ్యులు కూడా వేసిన పిటిషన్‌ను జస్టిస్ లక్ష్మణ్ సోమవారం విచారించారు. ఈ కేసును కొట్టేయాలనే పిటిషన్‌ను ఇటీవల హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో ఆశన్నగారి జీవన్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. పోలీసుల వివరణ నిమిత్తం విచారణను వచ్చే నెల మూడో తేదీకి వాయిదా పడింది.

తీర్పు రిజర్వు

మేడిగడ్డ కుంగుబాటుకు నాటి సీఎం కేసీఆర్, నాటి ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు, ఇతరులు కారణమంటూ దాఖలైన ప్రయివేటు ఫిర్యాదుపై కింది కోర్టు విచారణను కొట్టేయాలంటూ వాళ్లిద్దరూ వేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది. వాదనలు పూర్తి కావడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్టు జస్టిస్ కె లక్ష్మణ్ చెప్పారు. రాజలింగమూర్తి అనే వ్యక్తి చేసిన ఫిర్యాదును భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టు కొట్టేయడంతో జయశంకర్ భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి కోర్టులో రివిజన్ పిటిషన్ వేశారు. జిల్లా జడ్జి విచారణ చేస్తామని చెప్పి కేసీఆర్, హరీష్‌లకు నోటీసులు ఇచ్చారు. వాటిని కేసీఆర్, హరీష్ సవాల్ చేసి పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేస్తుండగానే రాజలింగమూర్తి మరణించారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి లేనప్పుడు కేసు విచారణ చేయాలో లేదో అనే అంశంపై హైకోర్టు తీర్పు చెప్పనుంది.

కాంగ్రెస్ పాలనలో మళ్లీ యూరియా కష్టాలు

మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కష్టాలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శించారు. "మొన్న మహబూబాబాద్ జిల్లాలో యూరియా పంపిణీ కోసం పోలీసులు టోకెన్లు జారీ చేస్తే.. నేడు జగిత్యాలలో రైతులు పాస్ బుక్కులు, ఆధార్ కార్డులు క్యూలో పెట్టిన పరిస్థితి. ఉమ్మడి రాష్ట్రంలోని రైతుల కన్నీళ్ల కడగండ్లను కాంగ్రెస్ సర్కార్ పునరావృతం చేస్తున్నది. రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. రైతు డిక్లరేషన్, రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ పేరుతో మోసం చేసారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న కంట కన్నీరు పెట్టిస్తున్నరు. ఇప్పటికైనా కండ్లు తెరిచి రైతాంగానికి అవసరమైన యూరియాను సరఫరా చేయాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

TOYOTA FINANCIAL SERVICES

టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
రిజిష్టర్ ఆఫీసు: నెం.21, సెంటర్‌పోల్స్, మొదటి అంతస్తు, 5వ క్రాస్ లాంగ్‌ఫోర్డ్, శాంతినగర్, బెంగళూరు-560 025.
P: +91 80 4344 2800 | F: +91 80 4344 2930 | cs@tfsin.co.in
www.toyotafnance.co.in | CIN: U74900KA2011FLC058752

ఇ-వేలం ప్రకటన

స్థిరాస్తి విక్రయానికి సంబంధించిన విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(6) మరియు 9 తో చదవగల ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం (ఆన్‌లైన్ వేలం) అమ్మకపు ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) (వారి చట్టపరమైన వారసులతో సహా) తెలియజేసేది ఏమిటంటే, దిగువ వివరించిన సెక్యూర్డు క్రెడిటర్‌కు తనఖాపెట్టిన/ చార్జీచేసిన స్థిరాస్తిని **టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతిక స్వాధీనం చేసుకోబడింది, మరియు **కృష్ణ ప్రియ ఆటో మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్** (రుణగ్రహీత పేరు), **రాధ క్రిష్ణా ఆటోమోబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్** (తనఖాదారు/హైపోతికేటర్ పేరు), **రాధమాధవ్ ఆటోమోబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, లీలా క్రిష్ణ ఆటోమోబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, యశోధ క్రిష్ణ ఆటోమోబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్,** (హైపోతికేటర్ల పేరు) మరియు **శ్రీ ఎం.వి. శ్రీనివాస్, లేట్ శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం (వారసులు శ్రీమతి మాగంటి శారద, శ్రీ.మాగంటి వేణుగోపాల్, శ్రీ.మాగంటి మధుసూదన శర్మ మరియు శ్రీ మాగంటి చంద్రమౌళి) & శ్రీ.ఐందారు శ్రీనివాసరావు** (హామీదారులు పేరు) నుంచి **టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్,** బెంగళూరు, సెక్యూర్డు క్రెడిటర్‌కు **జనవరి 31,2025** నాటికి బకాయున్న **రూ.169,56,75,179/- (రూపాయలు ఒకవంద అరవై తొమ్మిది కోట్ల, యాభై ఆరు లక్షల, డెబ్బై ఐదు వేల, ఒక వంద డెబ్బై తొమ్మిది మాత్రమే)**తోపాటుగా తదుపరి ఖర్చులు, ఇన్సిడెంటల్‌వ్యయాలు మరియు చార్జీలతో సహా రికవరి చేసుకోవడానికి **మార్చి 17, 2025 (అమ్మకపు తేది)**నాడు "ఎలా ఉన్నదో అలానే" "ఉన్నది ఉన్నట్లుగానే" ఏది ఉన్నదో, అదే" ప్రాతిపదిక విక్రయించబడుతుంది. **రిజర్వు ధర రూ.75,34,80,000/- మరియు ధరావత్తు రూ.7,53,48,000/-**
సర్వీస్ ప్రోవైడర్ మెసర్స్ ఇ-ప్రోక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్‌టైగర్) ఆహ్మదాబాద్ ద్వారా వెబ్‌సైట్: https://sarfaesi. auction tiger.net ద్వారా ఇ-ఆక్షన్ ఏర్పాటుచేయబడును.

స్థిరాస్తి యొవివరణ

ఇండస్ట్రీయల్ ఎస్టేట్ వార్డు నెం.7, బ్లాక్‌నెం.2, సనత్ నగర్, హైదరాబాద్-500 018 లోని సర్వే నెంబర్ 59లోని 6153 చదరపు అడుగుల విస్తీర్ణంలో హాన్గ్ భూమిదానిలో నిర్మించిన కమర్షియల్ ప్లాట్ నెంబర్ ఎ-5, మున్సిపల్ నెం.7-2-ఎ5 కింద నిర్మించిన అన్ని భవంతులు మరియు దీని సరిహద్దులు దిగువ పేర్కొన్న విధంగా ఉన్నాయి. **ఉత్తరం వైపు:** 60 అడుగుల రోడ్డు, **దక్షిణం వైపు** : 80 అడుగుల రోడ్డు, **తూర్పు వైపు:** ప్లాట్ నెం. ఎ-5లో భాగం, మరియు **పడమర వైపు :** 60 అడుగుల రోడ్డు.

అమ్మకపు వివరాలు

టెండర్ పత్రాలు స్వీకరించడానికి చివరి తేది మరియు సమయం	**మార్చి 13, 2025, సా. 4.00 గం॥లు లేదా ముందు**
టెండర్ పత్రాలను సమర్పించాల్సిన చిరునామా	**టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్,** నెం.21, సెంట్రోపోలీస్, ఫర్స్ట్‌ఫ్లోర్, 5వ క్రాస్, లాంగ్‌ఫోర్డ్ రోడ్, శాంతినగర్, బెంగుళూరు 560025
ఇ-వేలం తేది & సమయం	**మార్చి 17, 2025, ఉ.11.00 గం॥ నుండి మ.2.00 గం॥(ఐఎస్‌టీ)** అమ్మకం పూర్తి అయ్యేంత వరకు ప్రతి 5 నిమిషాల చొప్పున సమయం పొడిగించబడుతుంది
ఇ-వేలం పోర్టల్	**https://sarfaesi.auctiontiger.net/**
రిజర్వ్ ధర :	**రూ. 75,34,80,000/- (రూపాయలు డెబ్బై ఐదు కోట్ల, ముప్పై నాలుగు లక్షల,ఎనభై వేలు మాత్రమే)**
ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈఎండి) (EMD)	**రూ.7,53,48,000/- (రూపాయలు ఏడు కోట్ల, యాభై మూడు లక్షల, నలభై ఎనిమిది వేలు మాత్రమే)**
ఈఎమ్‌డి (EMD) రెమిటెన్స్ & ఈఎమ్‌డి (EMD) డిపాజిట్ చివరి తేది	బిడ్‌లను ఆన్‌లైన్‌లో **మార్చి 13, 2025 సా.4.00గం.లకు లేదా ముందుగా** రిజర్వు ధరలో 10%ను ఈఎమ్‌డి (EMD) గా టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ పేరిట బిడ్డర్‌లు ఎలక్ట్రానిక్ మోడ్ (ఆర్‌టిజిఎఎస్/ఎన్‌ఇఎఫ్‌టి) ద్వారా **భాతా నెంబర్: 575000015 61343,** టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్, రిచ్‌మండ్ రోడ్డు బ్రాంచ్, హెచ్‌డిఎఫ్‌సి (HDFC) బ్యాంక్, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ : HDFC0000523 కు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయాలి.
బిడ్ మల్టీప్లయర్	**రూ.1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే)**
స్థిరాస్తి తనిఖీ	**ఫిబ్రవరి 27, 2025 నుండి మార్చి 13, 2025 వరకు** ఉ.11.00 గం.ల నుండి సా.5.00 గం.ల మధ్య, అధీకృత అధికారి నుంచి ముందస్తు అనుమతితో

విక్రయానికి సంబందించిన వివరణాత్మక నియమనిబంధనల కొరకు, దయచేసి టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్: https://www.toyotafinance.co.in/ investors/ ("Disclosures under SARFAESI Act, 2002" ట్యాబ్ క్రింద) & ఇ-ఆక్షన్ పోర్టల్: https://sarfaesi.auctiontiger.net లో అందించిన లింక్‌ను చూడండి.

స్థలం : బెంగుళూరు
తేది : 21-02-2025

అధీకృత అధికారి
టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

SOUTH INDIAN Bank

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్,
బ్రాంచ్ చిరునామా : ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, మేడిపల్లి బ్రాంచ్, ప్లాట్ నెం.8, అభిష్మ ఎన్‌క్లేవ్, పి & టి కాలనీ, మేడిపల్లి-500098., బ్రాంచ్ మెయిల్ ఐడి : br0743@sib.co.in

బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన బంగారం వేలం కొరకు

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లియర్ చేయాలని కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఏదైతే ఉన్నదో అదే ప్రాతిపదికన" & "అక్కడ ఏదైనా ప్రాతిపదికన" & "రికోర్డ్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాల యొక్క ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. రుణగ్రహీత **శివరాత్రి యాదగిరి, భాతా నెంబర్ : 07436530000048639** కొరకు **06.03.2025**న మ.12.00గం.ల నుండి సా.03.00గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.
దయచేసి మరింత సమాచారం కోసం ఆక్షన్ టైగర్‌ను 6352632523 వద్ద సంప్రదించగలరు.

సం/- మేనేజర్,
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

ఫారం నెం.యుఆర్‌సి-2

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నోటీసు ఇవ్వవలసిన ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి), కంపెనీల (రిజిష్టర్ చేయుటకు అధికారం ఇవ్వబడిన) రూల్స్, 2014 లోని రూల్ 4(1)నకు అనుగుణంగా)

1. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, వాటాల ద్వారా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద ఒక కంపెనీ లిమిటెడ్‌గా నమోదు కాబడుతున్న ఎం/ఎస్. ఫ్లాస్టర్ పాలీ ఫిల్మ్స్ ఒక పార్ట్నర్‌షిప్ ఫర్మ్‌కు సంబంధించి రిజిస్ట్రార్ ఎట్ హైదరాబాద్, తెలంగాణ వారికి పదిహేను రోజుల తరువాత.. కానీ, ముప్పై రోజులు ముగియుటకు ముందే దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించబడిందని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366 యొక్క సబ్-సెక్షన్ (2)నకు అనుగుణంగా తెలియజేయడమైనది.
2. కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా కలవు : ఎల్‌డిపిఇ, హెచ్‌డిపిఇ, ఎల్‌ఎల్‌డిపిఇ, హెచ్‌ఎం, మల్టీలేయర్ బ్లోన్ ఫిల్మ్ యొక్క తయారీ రోల్ రూపంలో మరియు పౌచ్ రూపంలో(ప్రింటెడ్/అన్‌ప్రింటెడ్).
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ అఫ్ అసోసియేషన్ యొక్క ప్రతిని ఆఫీసు : సర్వే నెం.68 పార్ట్, గుండ్లపోచంపల్లి గ్రామం, మేడ్చల్ మండలం, రంగారెడ్డి-501401, తెలంగాణ, ఇండియా వద్ద పరిశీలించుకోవచ్చును.
4. ఈ దరఖాస్తును వ్యతిరేకించదలచిన ఏ వ్యక్తి అయినా వారి అభ్యంతరాలను, ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవైఒక్క రోజుల్లోపు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్‌సి), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫెయిర్స్(ఐఐసిఏ), ప్లాట్ నెం.6, 7, 8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్, జిల్లా: గుర్గామ్(హర్యానా), పిన్‌కోడ్-122050 వారికి, దాంతోపాటు ఫర్మ్‌కు పైన పేర్కొన్న దానియొక్క ఆఫీసు చిరునామాకు ఒక కాపీతో వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను.

ఎం/ఎస్. ఫ్లాస్టర్ పాలీ ఫిల్మ్స్ కొరకు,
సం/-
దేవులపల్లి నితేశ్‌కుమార్,
మేనేజింగ్ పార్ట్నర్.

తేది : 25 ఫిబ్రవరి, 2025,
ప్రదేశం : హైదరాబాద్.

pnb Housing Finance Limited

రిజిష్టర్డు ఆఫీసు: 9వ అంతస్తు, అంతిక్ భవన్, 22, జె జె మార్గ్, న్యూ ఢిల్లీ-110001. Ph.: 011-23357171, 23357172, 23705414, Web.: www.pnbhousing.com
బ్రాంచ్ ఆఫీసు: 4వ అంతస్తు, హార్బ్రీ డెవిడసన షోరూమ్‌పైన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
బ్రాంచ్ ఆఫీసు: ప్లాట్ నెం.39-3, 2వ అంతస్తు, ఎంజి రోడ్, కళాంజలి షోరూమ్ పక్క, విజయవాడ-520010.

తేదినాటికి సవరించిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ (1)తో చదవగల సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మేము, **సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (ఇకపిమట "చట్టం"గా పేర్కొనబడును) యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపిమట 'పిఎన్‌బ